నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
మంగళవారం
7 జనవరి
2025
పేజీలు 8
గుంటూరు
పల్నాడు




## హామీల అమలుపై మాట్లాడే నైతిక హక్కు

# వైకాపాకు లేదు

- ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు విమర్శ
- బొల్లాపల్లిలో ప్రజా దర్బార్‌కు విశేష స్పందన

**బొల్లాపల్లి మేజర్ న్యూస్**

రాష్ట్రంలో మేనిఫెస్టోలు, హామీల అమలుపై మాట్లాడే నైతిక అర్హత జగన్, వైకాపాకు లేదని మండిపడ్డారు ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. హామీలు ఇవ్వాలన్న అమలు చేయాలన్న అది సీఎ చంద్రబాబు, ఎన్డీఏ ప్రభుత్వానికే చెల్లుతుందని స్పష్టం చేశారాయన. మొన్నటి ఎన్నికల్లో కూటమి ఉమ్మడి మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో ఇప్పటికే కొన్ని అమల్లోకి వచ్చాయని, చంద్రబాబు బాధ్యతలు చేపట్టిన తొలిరోజే రూ.3 వేలు ఉన్న పింఛను రూ. 4వేలు చేసిన చరిత్ర తమదన్నారు. జగన్‌లా 250 చొప్పున పెంచుకుంటూ 4ఏళ్లు సాగదీయలేదని ఎద్దేవా చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 65 లక్షలమందికి పింఛన్లు ఠంఛనుగా పింఛను అందిస్తామని గర్వంగా చెప్పగలమన్నారు. బొల్లాపల్లి ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో సోమవారం ప్రజా దర్బార్‌లో చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పాల్గొన్నారు. అర్జీదారుల సమస్యలు వింటూ **మిగతా 3వ పేజీలో**



## కాపర్ వైర్లు కోసం ట్రాన్స్ ఫార్మర్లను దొంగలిస్తే

# రౌడీ షీట్ తెరుస్తాం

### డి.ఎస్.పి నాగేశ్వరరావు హెచ్చరిక

**నూజెండ్ల మేజర్ న్యూస్ :** పంట పోలాల్లో ట్రాన్స్ ఫార్మర్‌లు దొంగతనాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పల్నాడు జిల్లా నరసరావుపేట డీఎస్పీ నాగేశ్వరరావు హెచ్చరించారు. వినుకొండ పట్టణంలోని రూరల్ పోలీస్ స్టేషన్లో సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులు తమ పోలాలకు నీరు అందించుకునే నిమిత్తం లక్షల రూపాయలు వెచ్చించి ట్రాన్స్ ఫార్మర్లను ఏర్పాటు చేసుకుంటున్నారు.అయితే కొందరు వ్యక్తులు జూలాయిగా తిరుగుతూ దొంగతనాలకు పాల్పడు తున్నారనీ, వారు పంట పోలాల్లోని ట్రాన్స్ ఫార్మర్లను దొంగిలించి వాటిని పగలగొట్టి అందులోని కాపర్ వైర్లను అమ్ము కుంటున్నారాన్నారు. ఐనవోలు పోలీస్ స్టేషన్ పరిధిలో ఆ విధంగా దొంగతనాలకు పాల్పడుతున్న 27 కేసులలో నిందితులు గా ఉన్న నలుగురు వ్యక్తులను అరెస్టు చేసి వారిని జైలుకు పంపడం జరిగిందని తెలిపారు. రైతులు **మిగతా 3వ పేజీలో**



## బుడమేరు వాగు ముంపు నిధుల వినియోగంలో అవినీతి



- కమిషనర్ ఫ్యాక్షనిస్టులా వ్యవహరిస్తున్నారు
- నగరపాలక సంస్థలో జరుగుతున్న పరిణామాలపై విచారణ జరపాలి
- కలెక్టర్‌ని కలిసి వినతి పత్రం అందజేత
- మేయర్ కావటి మనోహర్ నాయుడు
- డిప్యూటీ మేయర్ డైమండ్ బాబు

**గుంటూరు మేజర్ న్యూస్**

బుడమేరు వాగు ముంపు బాధితులకు సహాయం పేరుతో కౌన్సిల్ లోని సభ్యులైన కార్పొరేటర్లు, మేయర్, డిప్యూటీ మేయర్లు, శాసన సభ్యులకు కూడా కనీస సమాచారం ఇవ్వకుండా 9 కోట్లకు పైగా నిధులను విడుదల చేశారని. వీటిలో పెద్ద మొత్తంలో నిధులు దుర్వినియోగం అయ్యాయని వీటిపై పూర్తిస్థాయి విచారణ జరిపించాలని మేయర్ కావటి మనోహర్ నాయుడు, డిప్యూటీ మేయర్ డైమండ్ బాబు లు ఆరోపించారు. నగరపాలక సంస్థలో జరుగుతున్న పరిణామాలపై పూర్తిస్థాయి విచారణ జరపాలని డిప్యూటీ మేయర్ డైమండ్ బాబు, మేయర్ మనోహర్ నాయుడు జిల్లా **మిగతా 3వ పేజీలో**




## సంచలన వార్తల సమాహారం నేటి దినపత్రిక సూర్య

### అభినందించిన ప్రభుత్వ చీఫ్ విప్ ఆంజనేయులు - దిన దిన ప్రవర్తమానంగా వెలగాలని ఆకాంక్షించిన ఎమ్మెల్యే

**వినుకొండ, మేజర్ న్యూస్**

సంచలన వార్తలను, సామాజిక స్పృహతో కూడిన వార్తలు ప్రచురిస్తూ నేటి దినపత్రిక సూర్య వెలుగొందుతోందని వినుకొండ శాసనసభ్యులు, ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు అన్నారు. సోమవారం వినుకొండ నియోజకవర్గంలో బొల్లాపల్లిలో నేటి దినపత్రిక సూర్య 2025 సంవత్సరం నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. నేటి దినపత్రిక సూర్య సమాజానికి ఉపయోగపడే ఎన్నో కథనాలు ప్రచురిస్తూ అన్ని వర్గాల ప్రజల మన్ననలు పొందుతోందని చెప్పారు. సమాజంలో జరిగే అన్ని మంచి చెడు విషయాలను నేటి దినపత్రిక సూర్య అందిస్తోంది అన్నారు. మానవీయ కథనాలకు, రైతులు, సాంస్కృతిక, వ్యవసాయ, రాజకీయ కథనాలను సమపాళ్లలో ప్రచురిస్తూ ప్రజా మన్ననలు అందుకుంటోందని చెప్పారు. ఈ సందర్భంగా నేటి దినపత్రిక సూర్య యాజమాన్యానికి, పాత్రికేయులను జీవి ఆంజనేయులు అభినందించారు. ఉమ్మడి గుంటూరు జిల్లాల బ్యూరో ఇన్చార్జి బాలు మాట్లాడుతూ, కొన్ని పత్రికలు తమ పేరు చెప్పుకొని **మిగతా 3వ పేజీలో**

## నరసరావు పేటలో బఫర్ గోదాములు ఆకస్మిక తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లాలోని నరసరావుపేట స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ బఫర్ గోదాములను జిల్లా జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ గనూరే సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ తనిఖీలు రికార్డులన్నీ పరిశీలించారు, స్టాక్ రిజిస్టర్లు, స్టాకు మొత్తం సక్రమంగా ఉందా లేదా అనేది చూశారు.

## ఉన్నత స్థాయికి వెళ్లటానికి 21వ శతాబ్దపు నైపుణ్యాలు ఉపయోగపడతాయి : డిఇఓసివి రేణుక



**గుంటూరు మేజర్ న్యూస్ :** గవర్నమెంట్ బాలికల ఉన్నత పాఠశాల, చౌత్ర, గుంటూరు నందు జరిగిన ఒక రోజు ఇఎండీపీ శిక్షణా కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి జిల్లా సైన్స్ అధికారి షేక్ గౌసుల్ మీరా కోర్స్ కోఆర్డినేటర్ గా వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి పర్యవేక్షణ అధికారిగా విచ్చేసిన జిల్లా విద్యాశాఖాధికారిణి సి.వి. రేణుక మాట్లాడుతూ మనస్తత్వ అభివృద్ధి కార్యక్రమం పిల్లల భావితరాలకి ఎంతగానో అభివృద్ధికి దోహదపడుతుందని, వారికి జీవితంలో ఉత్తమ స్థాయిలకు వెళ్లటానికి కావలసినటువంటి 21వ శతాబ్దపు నైపుణ్యాలు ఎంతగానో ఉపయోగపడతాయని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు రమణయ్య, జ్యోతికిరణ్, ఉర్దూ పాఠశాల డి.ఐ ఎం.డి ఎండి ఖాసీం, జిల్లా ఇఎండీపీ సమన్వయకర్త ఆరాధ్య శర్మ, జోనల్ ఇన్చార్జ్ బ్రహ్మయ్య, రిసోర్స్ పర్సన్ లు రామాంజనేయులు అన్నారావు, అప్పారావు మరియు జిల్లా స్థాయిలో ఎంపిక చేసిన 40 పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శ్రీధర్ లాంటి ఉపాధ్యాయులను ఆదర్శంగా తీసుకోవాలి



**గుంటూరు మేజర్ న్యూస్ :** గుంటూరు జిల్లా వట్టిచెరుకూరు మండలం లేమల్లెపాడు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పసుపులేటి శ్రీధర్ 2024 సంవత్సరంలో ఒక్క సెలవు కూడా తీసుకోకుండా ఉద్యోగవిధిని నిర్వర్తించినందుకు, అంతేకాకుండా 28 సంవత్సరాల సర్వీస్ మొత్తం మీద అర్ధజీతపు సెలవులు కానీ, ఆర్జిత సెలవు కానీ ఉపయోగించుకోకుండా అంకితభావంతో పని చేసినందుకు, జిల్లా విద్యాకార్యాలయానికి కార్యాలయానికి పిలిచి శ్రీధర్ ని దుశ్శాలువా, పుష్పగుచ్ఛంతో అభినందించారు. సెలవులు ఉన్నాయనే నెపంతో ఎటువంటి కారణం లేకుండా సెలవు తీసుకొనే ఉపాధ్యాయులు పాఠశాల పరిస్థితిని అర్థం చేసుకొని మరీ సెలవుసి తీసుకోవాలని డిఇ ఓ సి వి రేణుక అన్నారు. వట్టిచెరుకూరు మండల ప్రథమ విద్యాధికారి గరిమెళ్ళ సత్యనారాయణమూర్తి లేమల్లెపాడు పాఠశాలలో దాతల సహకారంతో జరుగుతున్న విద్యాభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా శ్రీధర్ పాఠశాల పేరుతో దాతలు అందచేసిన నోట్ పుస్తకాలను, పాఠశాల విద్యార్థులు రాసిన యాత్రాగ్రంథం "మా కళ్ళతో కొండవీడు" పుస్తకాన్ని డియివో గారికి అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుడు మోదుగుల రవికృష్ణ, కార్యాలయ అకౌంటెంట్ చందు శ్రీనివాసులు పాల్గొన్నారు.

# హౌసింగ్ లే అవుట్ ఇళ్ల నిర్మాణం తక్షణమే పూర్తిచేయాలి

- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్
- వీడియో కాన్ఫరెన్స్ నిర్వహణ



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

జిల్లాలోని హౌసింగ్ లే అవుట్లలో ఇళ్ళ నిర్మాణాలు ప్రతి వారం నిర్దేశించిన లక్ష్యాలు అధిగమించేలా హౌసింగ్ అధికారులను సమన్వయం చేసుకొని ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్లు ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ అభివృద్ధి , సంక్షేమ పథకాలపై ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణాలపై గ్రామీణ ప్రాంతాల్లో ఎంపీడీవోలు, పట్టణ ప్రాంతాల్లో మున్సిపల్ కమిషనర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ప్రతిరోజు పర్యవేక్షించాలన్నారు. రూఫ్ లెవల్ పూర్తి అయిన ఇళ్ల లబ్దిదారులకు స్వయం సహాయక సంఘాల ద్వారా బ్యాంక్ లింకేజ్ ఋణాలు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. లే అవుట్ లో ఇళ్ల నిర్మాణాలలో వచ్చే చిన్న ఇళ్ళ నిర్మాణాల స్టేజ్ అప్డేషన్ వేగవంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇళ్ళ నిర్మాణాలకు ప్రతివారం నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేయటంలో నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. అంగన్ వాడీ కేంద్రాల్లో సక్షమ్ ద్వారా మంజూరు చేసిన త్రాగునీరు సరఫరా, మరుగుదొడ్ల నిర్మాణాలు సంక్రాంతి నాటికి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే పోషణ్ వాటికల ఏర్పాటు పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో మంజూరు చేసిన కిచెన్ గార్డెన్లు, టాయిలెట్లు రిపేర్లు, మంచినీటి సౌకర్యం , రెయిన్ వాటర్ హార్వేస్టింగ్ తదితర పనులను సంబంధిత ఇంజనీరింగ్ శాఖల ద్వారా వెంటనే ప్రారంభించేలా ఎంపీడీవోలు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా సీసీ రోడ్లు, పంటకుంటలు ఏర్పాటు ద్వారా పనిదినాలు పెంచేలా ఎంపీడీవోలు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధాన మంత్రి అవాస్ యోజన గ్రామీణ 2.0 ఇళ్ళ నిర్మాణాలకు లబ్ధిదారులను గుర్తించేందుకు అవాస్ ప్లస్ యాప్ ద్వారా నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం సచివాలయ, హౌసింగ్ అధికారులు సర్వే నిర్వహించాలన్నారు. సమావేశంలో హౌసింగ్ పీడీ ప్రసాదు, సిపిఓ శేషశ్రీ , ఐసీడీఎస్ పీడీ ఉమాదేవి , డీఆర్డీఏ పీడీ విజయలక్ష్మీ, డ్వామా పీడీ శంకర్, భూగర్భ జలనవరుల శాఖ డీడీ వందనం, డీపీఓ సాయి కుమార్ , జిఎస్ డబ్ల్యూ ఎస్ జిల్లా కో ఆర్డినేటర్ మోహన్ రెడ్డి , సమగ్ర శిక్ష ఏపీడీ విజయలక్ష్మీ , ఏపీ ఎంఐపీ పీడీ వజ్రశ్రీ తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులను చదువుకు దూరం కాకుండా చూడాలి

**ఉచిత ప్రవేశాలు రద్దు కావడంతో ఫీజుల కోసం వేధిస్తున్న యాజమాన్యాలు.**
**ఆర్డీవో రమణ కాంత్ రెడ్డి కి వినతిపత్రం అందించిన బీసీ సంఘాల నేతలు**



**సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ :** విద్య హక్కు చట్టం 2009 ప్రకారం పేద విద్యార్థులు ఉచితంగా ప్రవేట్, అన్ ఎయిడెడ్ స్కూలులో విద్యను అభ్యసిస్తున్నారని, అయితే కోర్టు ఈ ప్రవేశాలను రద్దు చేయడంతో యాజమాన్యాలు ఫీజుల కోసం విద్యార్థులను ఇబ్బంది పెడుతున్నాయని ఈ అంశాన్ని పరిశీలించాలని బీసీ సంఘాల నాయకులు పలువురు ఆర్డీఓ రమణ కాంత్ రెడ్డికి వినపత్రం అందించారు సోమవారం ఆయన కార్యాలయంలో కలిసి ఈ అంశంపై వారు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పడుతున్న ఇబ్బందులను వివరించారు. విద్యా హక్కు చట్టం ప్రకారం విద్యార్థులు ఆన్లైన్లో అప్లై చేసుకుని ప్రభుత్వం ఎంపిక చేసిన ప్రైవేట్ స్కూళ్లలో ఒకటవ తరగతిలో జాయిన్ పదవ తరగతి వరకు ఉచితంగా విద్యను అభ్యసిస్తారని అన్నారు. ఇటీవల ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం విద్యా హక్కు చట్టం జీవోను ఎత్తివేయాలని హైకోర్టును ఆశ్రయించడం జరిగింది. దీనిని ఆసరాగా చేసుకుని ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం పేద విద్యార్థులను ఫీజులు చెల్లించమని విద్యార్థుల తల్లిదండ్రులను ఒత్తిడి చేస్తున్నారని, దీనిపై విచారణ జరిపి పేద విద్యార్థులు చదువు దూరం కాకుండా వారికి తగిన న్యాయం చేయాలని ఆర్ డి ఓ కు బీసీ సంఘ నాయకులు తెలిపారు.వెంటనే జిల్లా విద్యాశాఖ అధికారికి ఫార్వర్డ్ చేసి ఎవరైతే ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం విద్యార్థులను ఫీజులు చెల్లించమని అడిగారో ఆ స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోమని తెయజేశారు. ప్రభుత్వం ఇప్పటివరకు ఎవరిని ఫీజులు చెల్లించమని అడగలేదన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాటి హరేకృష్ణ, తొరటి వెంకట్రావు, గుంటూరు గోవిందు, గుంజి విజయ్ కుమార్, పీక్కిలి శివ,కుమ్మరి దస్తగిరి, మోదుగుల బాబ్జీ, పిల్లికత్తుపుల నాగేశ్వరరావు, చింకా అంకమ్మ రావు, మంగళపురి నాగేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

## నల్లూరి గోపీచంద్‌కు నివాళి అర్పించిన చిట్టా

**కుటుంబానికి రూ 5 వేల ఆర్థిక సాయం అందజేత.**



**సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ :** స్నేహితులతో కలిసి ఈతకు వెళ్లి గల్లంతై మృతి చెందిన నల్లూరి గోపీచంద్‌కు వైయ స్సార్సీపి నాయ కులు, జిల్లా గ్రంధాలయాల సంస్థ పూర్వ అధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది చిట్టా విజయభాస్కర్ రెడ్డి నివాళులర్పించారు. సోమవారం గోపీచంద్ స్వగృహంలో మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు కష్టపడి చదివిస్తూ ఉంటే ఇలా చదువు మధ్యలోనే అర్ధాంతరంగా తనువు చాలించటం బాధాకరమన్నారు. మృతుని తల్లిదండ్రులకు చిట్టా రూ.5000 ల ఆర్థిక సహాయం అందించారు. తల్లిదండ్రులు కిరణ్ కుమార్, సుహాసిని లను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వ్యక్తిగతంగానూ,పార్టీ పరంగాను అండగా ఉంటామని వారికి భరోసా కల్పించారు. వీరి పెద్ద కుమారుడు ప్రసన్నకుమార్ గుంటూరులో డిగ్రీ ప్రథమ సంవత్సరం చదువుతున్నాడు. చిన్న కుమారుడు గోపిచంద్ సత్తెనపల్లిలో తొమ్మిదో తరగతి చదివిస్తున్నారు. చిన్న కుమారుడు స్నేహితులతో కలిసి వెళ్లి కాలువలో గల్లంతై మృతి చెందడంతో స్థానిక నాయకులు, బంధువులు వారికి సానుభూతి తెలియజేశారు. చిట్టాతోపాటు పలువురు కౌన్సిలర్లు తదితరులు ఉన్నారు.

## సర్ చార్జీల పేరుతో కూటమి ప్రభుత్వం పేదలపై బాదుడే బాదుడు




**పెదకాకాని,మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చినాక ఎట్టి పరిస్థితుల్లో కరెంటు చార్జీల పెంచమని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఏడు నెలలు గడపకు ముందే కరెంటు చార్జీలు 2022, 23, 24 ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో ప్రజల నెత్తిపై విపరీతమైన బాదుడు బాధటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడు తున్నారు . అసలు కరెంట్ బిల్లు ఎంత వచ్చిందో చార్జీల పేరుతో అంత అమౌంట్ ఎగస్ట్రా వేయడంతో సామాన్య ప్రజలు ఇలాంటి ప్రభుత్వ మా మనం తెచ్చుకుంది అని మదన పడుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి సామాన్య ప్రజల పట్ల కనికరం చూపించాలని కోరుతున్నారు.

# సభ్యత్వ నమోదులో తెదేపా సరికొత్త రికార్డు

### గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి వెల్లడి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**
తెలుగుదేశంపార్టీ చరిత్రలో ఎప్పుడు లేని విధంగా కోటి సభ్యత్వాలు చేసి సరికొత్త రికార్డు సృష్టించబోతున్నామని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. సోమవారం గుంటూరు జిల్లా కోర్ట్ వద్ద టిడిపి లీగల్ సెల్ ఆధ్వర్యములో సభ్యత్వ నమోదు కేంద్రాన్ని ఎమ్మెల్యే గళ్ళా మాధవి, మొహమ్మద్ నసీర్, ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌లు ముఖ్య అతిధులుగా హాజరయ్యి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... ప్రపంచంలో తెలుగు వారు ఎక్కడ ఉంటే. తెలుగుదేశం పార్టీ అక్కడ ఉంటుందని, ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమము ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, అండమాన్ మరియు ఢిల్లీలో కూడా జరుగుతున్నాయి అంటే పార్టీ పట్ల ప్రజలు ఆకర్షితులు అవుతున్నారు అనేందుకు నిదర్శనమన్నారు. నియోజకవర్గంలో రికార్డు




స్థాయిలో సభ్యత్వాలు జరుగుతున్నాయని, శాశ్వత సభ్యత్వాలు కూడా అధికంగా జరిగేందుకు కృషి చేస్తున్నామని,న్యాయవాదులు సభ్యత్వ నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేయటం అభినందనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.అదే విధంగా ప్రజలకు సంక్షేమాన్ని, అభివృద్ధిని ఎన్డీయే కూటమి ప్రభుత్వం ముందుకు తీసుకొని వెళ్తున్నదని సూపర్ హిట్ దిశగా సూపర్ సిక్స్ హామీలు అమలు జరుగుతున్నాయని, తల్లికి వందనం పై బ్లూ మీడియా,వైసిపి నేతలు విష ప్రచారము చేస్తున్నారని అసలు అమ్మ ఒడిని ఇంట్లో ఒకరికి మాత్రమే పరిమితము చేసి, అందులో కూడా స్కూల్ నిర్వహణ పేరుతో కోతలు వేసి, పంగనామాలు పెట్టిన వైసిపి ఈ రోజు అసత్య ప్రచారం చేయటం చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని ఎమ్మెల్యే ఎద్దేవా చేశారు.

## హామీల అమలుపై మాట్లాడే నైతిక హక్కు వైకాపాకు లేదు

(మొదటి పేజీ తరువాయి)

వినతులు స్వీకరించి భరోసా కల్పించారు. వివిధ సమస్యలపై 236 మంది అర్జీలు అందచేయగా ఆయన వాటిని ఓపికగా పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని, అర్జీలు తిరిగి రాకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన జీవీ ఇచ్చిన మాట ప్రకారం మహిళలకు ఏడాదికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు, అన్న క్యాంటీన్ల పునఃప్రారంభం, ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్, చెత్తపన్ను రద్దు వంటివన్నీ అమలయ్యాయా లేదా అని ప్రశ్నించారు. ఈ జూన్ లోపే ఇంట్లో ఎంతమంది బిడికి వెళ్తే అంతమందికి రూ.15 వేల చొప్పున తల్లికి వందనం అంది తీరుతుందని తెలిపారు. అలానే ఏప్రిల్ 1 నుంచి కోటి 43 లక్షల పేద కుటుంబాలకు 25 లక్షల వరకు ఆరోగ్య బీమా కల్పించే పథకాన్ని అమలుచేయబోతున్నామని తెలిపారు. పోలవరం నిర్వాసితులపై ఇప్పుడు మాట్లాడుతున్న జగన్ తన ఐదేళ్ల పాలనలో ఏం చేశారని నిలదీశారు. చంద్రబాబు సీఎం అయిన 6 నెలల్లో పోలవరం నిర్వాసితులకు దాదాపు 1000 కోట్లు పరిహారం వారి ఖాతాల్లో జమ చేశారని, నిర్వాసితుల్లో ఒక్కొక్క కుటుంబానికి అర్హతలను బట్టి 10 లక్షల నుంచి 40 లక్షల వరకు పరిహారం అందించి ఆదుకున్నారని పేర్కొన్నారు. జగనన్న కాలనీలు కట్టిస్తామని, ఏడాదికి 5 లక్షల ఇళ్లు నిర్మించి ఇస్తామని, ఐదేళ్లలో 25 లక్షల ఇళ్లు నిర్మిస్తామని చెప్పారని, కనీసం ఊరికి 25 ఇళ్లు కట్టించలేకపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో ఎక్కడైనా ఒక్క రోడ్డు అయినా వేశారా అని ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ నిధులను కూడా దుర్వినియోగం చేశారని, ఒక్కరికి రాయితీపై రుణాలు ఇవ్వలేదని మండిపడ్డారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనార్టీలు సహా అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన జగన్‌రెడ్డికి తెదేపా, ఎన్డీఏ ప్రభుత్వ మేనిఫెస్టో గురించి మాట్లాడే నైతిక అర్హత ఉందా అని ప్రశ్నిం చారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో గ్రామాల అభివృద్ధికి బాటలు వేస్తున్నా రని, గ్రామసీమల అభివృద్ధికి రూ.4,600 కోట్లు ఇచ్చారని, ఆనాడు జగన్ పాలన లో స్థానిక సంస్థల నిధులను పక్కదారి పట్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## సంచలన వార్తల సమాహారం 'నేటి దినపత్రిక సూర్య'

(మొదటి పేజీ తరువాయి)

వాటికల వద్దకు వస్తారని వారి నమ్మవద్దని సూచించారు. ప్రతిరోజూ ఉదయాననే పాఠకుల ఇంటిముందు తుమ పత్రిక నిద్రలేపి ప్రజల మన్ననలను పొందిన పత్రిక నేటి దినపత్రిక సూర్య అని అటువంటి దానిని కొందరు అవినీతికి వాడుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో పెమ్మసాని నాగేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు గోవింద నాయక్ టిడిపి సీనియర్ నాయకులు పెసల వెంకటనారాయణ, గుర్రం నరసింహారావు, వినుకొండ నియోజకవర్గం ఆర్సి ఇంచార్జ్ చైతన్య నూజెండ్ల విలేకరి లక్ష్మణరావు, ఈపూరు విలేకరి దావులి రమేష్ బాబు టిడిపి నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## బుడమేరు వాగు ముంపు నిధుల వినియోగంలో అవినీతి

(మొదటి పేజీ తరువాయి)

కలెక్టర్ ఎస్.నాగలక్ష్మిని కలసి వినతి పత్రాన్ని అందించారు.అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒక ఐఏఎస్ హోదాలో ఉన్న నగరపాలక సంస్థ కమిషనర్ వ్యవహరిస్తున్న తీరు ప్రజా ప్రయోజనాలకు తూట్లు పొడిచే విధంగా ఉందని విమర్శించారు. కౌన్సిల్ సమావేశం సందర్భంగా చర్చలో జరిగిన పరిణామాలపై నిజ నిర్ధారణ కమిటీని వేసి రికార్డులను, వీడియోలను పరిశీలించి పూర్తిస్థాయి విచారణ జరిపించాలని, తాను తప్పు చేసినట్లు కమిటీ నిర్ధారిస్తే తనపై తీసుకునే చర్యలకు తాను సిద్ధంగా ఉన్నానని డిప్యూటీ మేయర్ వనమా బాల వజ్రబాబు స్పష్టం చేసారు. తప్పు కమిషనర్ వైపు ఉంటే ఆయనపై చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజా ప్రయోజనాల కోసం తమ వద్ద విధులు నిర్వర్తిస్తున్న సహాయక సిబ్బందిని సైతం తమకు కనీస సమాచారం ఇవ్వకుండా విధుల నుండి వెనుకకు పిలిపించడంపై మేయర్, డిప్యూటీ మేయర్ లు అసంతృప్తిని వ్యక్తం చేశారు. కమిషనర్ వ్యవహార శైలి ఏకపక్షంగానూ, గుంటూరు నగర అభివృద్ధిని తిరోగమనంలోకి తీసుకు వెళ్లే విధంగానూ ఉందని విమర్శించారు.

**నగర కమీషనర్ ఫ్యాక్షనిస్టుల వ్యవహరిస్తున్నారు :**
**నగర మేయర్ కావటి మనోహర్ నాయుడు**

గుంటూరు నగర కమిషనర్ అధికారిని అన్న విషయాన్ని మరిచి ఫ్యాక్షనిస్టుల వ్యవహరిస్తున్నారని, చట్టాల పట్ల మేయర్ విధుల పట్ల కనీస అవగాహన లేకుండా ఇష్టానుసారంగా ప్రవర్తిస్తున్నారని నగర మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడు కమిషనర్ పోలీస్ శ్రీనివాసులు పై తీవ్ర ఆరోపణలు చేశారు. గతవారం జరిగిన కౌన్సిల్ సమావేశంలో అధికారికంగా డిప్యూటీ మేయర్ హోదాలో డైమండ్ బాబు ఆర్థికపరమైన అంశాలపై లెక్కలు అడిగినం దుకు చిన్నపాటి వివాదం తలెత్తిన విషయాన్ని ఆసరాగా చేసుకుని గుంటూరు నగరంలో కమిషనర్ రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. మేయర్ వివిధ పట్ల, డిప్యూటీ మీరు విధుల పట్ల, వారికి సౌకర్యాల పట్ల కనీస అవగాహన లేని నగర కమిషనర్ తీరు మార్చుకోకపోతే ఇబ్బందులు తప్పవని హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ కలిసిన వారిలో కార్పొరేటర్ అత్యాల వెంకటరెడ్డి, షేక్ రోషన్, సాంబిరెడ్డి మరి కొంతమంది వైసీపీ కార్పొరేటర్లు ఉన్నారు.

## కాపర్ వైర్లు కోసం ట్రాన్స్ ఫార్మర్లను దొంగలిస్తే రౌడీ షీట్ తెరుస్తాం

(మొదటి పేజీ తరువాయి)

లక్షల రూపాయలు వెచ్చించి ట్రాన్స్ ఫార్మర్లను కొనుగోలు చేసి, వ్యవసాయం చేసుకుని పంటలు పండిస్తుంటే, దొంగలు ట్రాన్స్ ఫార్మర్ల లోని కాపర్ వైర్లు కోసం రైతులను నష్ట పరచడం దారుణమన్నారు.. ఈ విధంగా ఎవరైనా నరసరావుపేట డివిజన్ పరిధిలో ట్రాన్స్ ఫార్మర్లను దొంగిలించి వాటి లోని కాపర్ వైర్లును అమ్ముకునే వారిపై పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు జిల్లాలో స్పెషల్ టీమ్స్ ద్వారా కఠిన చర్యలు తీసుకుంటామని, అదేవిధంగా ట్రాన్స్ ఫార్మర్ల లోని కాపర్ వైర్లు కొనుగోలు చేసే వారిపై కూడా కేసులు నమోదు చేస్తామని డీఎస్పీ హెచ్చరించారు. డివిజన్ పరిధిలోని అన్ని పాత ఇనుము దుకాణాలు, స్టీల్ దుకాణాల యజమానులు కాపర్ వైర్ల దొంగలు పట్ల అప్రమత్తంగా ఉండాలని, అటువంటి వారి సమాచారం తెలిస్తే దగ్గరలోని సంభధిత పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

## రౌడీలను ఎదుర్కోవడం కొత్తేమీ కాదు : ఎమ్మెల్యే జూలకంటి

**పిన్నెల్లి సోదరుల విధ్వంసాన్ని బయటకు తీస్తాం.**
**తురక కిషోర్, శ్రీకాంత్‌ల అరెస్టు సందర్భంగా మీడియాతో మాట్లాడిన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి.**



**వెల్దుర్తి, మేజర్ న్యూస్ :** టిడిపి నాయకులు బోండా ఉమా, బుద్ధ వెంకన్నలపై గతంలో జరిగిన దాడికి సంబంధించిన కేసులో భాగంగా ప్రధాన నిందితుడు మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అనుచరుడు తురక కిషోర్ మరియు అతని సోదరుడు శ్రీకాంత్ లను సోమవారం మాచర్ల న్యాయస్థానం నందు 14 రోజుల రిమాండ్ విధించారు. ఇందులో భాగంగా వారు ఇరువురిని గుంటూరు జైలుకు తరలించారు. ఈ సందర్భంగా మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి నిందితులను ఉద్దేశించి మీడియాతో మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్న రౌడీలను ఎంతోమందిని తెలుగుదేశం పార్టీ గతంలో చాలాసార్లు చూసిందని అన్నారు. అదేవిధంగా రౌడీలతో మాచర్ల నియోజకవర్గంలో విధ్వంసం సృష్టించిన పిన్నెల్లి సోదరుల అరాచకాలను బయటకు తీస్తామని, ఎవరైతే నియోజకవర్గంలో అరాచకాలు సృష్టించి ఆస్తులు రాబించుకున్నారో వారందరిపై చర్యలు తప్పవు అని అన్నారు. ఎన్నికల ముందు ఎన్నికల రోజు ఎన్నికల తర్వాత నియోజకవర్గంలో విధ్వంసం సృష్టించి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. గడచిన ఆరు నెలల కాలవ్యవధిలో ఎంతో సంయమనంతో వ్యవహరిస్తూ ఉంటే సోషల్ మీడియాలో కొందరు అసత్య ఆరోపణలు చేస్తూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారని వారు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. చిరుమామిళ్ళ శ్రీకాంత్ అనే వ్యక్తిని పార్టీలో చేర్చుకోలేదని రొంపిచర్ల కు చెందిన వ్యక్తి ఉద్యోగాల పేరుతో మోసం చేసిన విషయం తమ దృష్టికి వచ్చిందని చట్టపరంగా చర్యలు తీసుకుంటామని అన్నారు.

# జిల్లాలో 2025 ఏడాదికి తుది ఓటర్లు 17.96 లక్షలు

- జిల్లా కలెక్టర్ వెల్లడి
- స్పెషల్ సమ్మరీ రివిజన్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**
స్పెషల్ సమ్మరీ రివిజన్ 2025 తుది ఓటర్ల జాబితా ప్రకారం జిల్లాలో 17,96,356 మంది ఓటర్లు ఉన్నారని జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ, తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహా, అసిస్టెంట్ కలెక్టర్ పవార్ స్వప్నిల్ జగన్నాద్ తో కలిసి ఓటర్ల జాబితా స్పెషల్ సమ్మరి రివిజన్ 2025 పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి డా. టి సేవాకుమార్, బహుజన సమాజ్ పార్టీ ప్రతినిధి చిరుతనగండ్ల వాసు, భారతీయ జనతా పార్టీ ప్రతినిధి సీహెచ్ కుమార్ గౌడ్, కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్) పై కృష్ణకాంత్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ప్రతినిధి బి సునీల్ కుమార్, తెలుగుదేశం పార్టీ ప్రతినిధి కంచర్ల శివరామయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటర్ల జాబితా స్పెషల్ సమ్మరీ రివిజన్ 2025కు నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం అన్ని ప్రక్రియలు నిర్వహించి తుది ఓటర్ల జాబితాను 06-01-2025 న పబ్లిష్ చేయటం జరుగుతుందన్నారు. ఎస్ ఎస్ ఆర్ 2025 తుది ఓటర్ల జాబితా ప్రకారం జిల్లాలోని ఏడు శాసనసభ నియోజకవర్గాలలో ఓటర్లు పురుషులు 8,66,871 మంది, స్త్రీలు 9,27,601 మంది, థర్డ్ జెండర్ 161 మంది, సర్వీస్ ఓటర్లు (పురుషులు 1651, మహిళలు 72) 1,723 మంది మొత్తం జిల్లాలో 17,96,356 మంది ఓటర్లు ఉన్నారన్నారు. ఎస్-ఎస్ఆర్ 2025 డ్రాఫ్ట్ జాబిత ప్రచుర్యించిన తరువాత తుది ఓటర్ల జాబితాలో 608 ఓటర్లు పెరిగారన్నారు. అదే విధంగా జిల్లాలో పోలింగ్ బూత్ ల రేషనలైజేషన్ తరువాత ప్రస్తుతం 1920 ఉన్నయన్నారు. ఓటర్ల నమోదు నిరంతర ప్రక్రియని, ఇప్పటికీ ఓటర్లుగా నమోదు కాని వారు నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం ధరఖాస్తు చేసుకుంటే పరిష్కరించటం జరుగుతుందన్నారు. అదే విధంగా ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల ఓటర్ల నమోదుకు, తప్పుల సవరణకు ధరఖాస్తు చేసుకోవచ్చని, ఎన్నికల సంఘం అనుమతి ఇచ్చిన వెంటనే సంబంధిత ధరఖాస్తులను పరిష్కరించటం జరుగుతుందన్నారు. ఎన్నికల సమయంలో ఓటర్ల జాబితాలో పేర్లు తొలగింపులకు సంబంధించి నమోదైన పోలీస్ కేసులలో విచారణ వేగవంతం చేయాలని జిల్లా ఎస్పీకి సూచించటం జరుగుతుందన్నారు. ఎస్ ఎస్ ఆర్ 2025 ఓటర్ల తుది జాబితా డిజిటల్ ప్రింట్ కాపీల పెన్ డ్రైవ్ లను, ప్రింట్ కాపీలను జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందించారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ డివిజన్ అధికారి ఖాజావలి, ఈఆర్వో లు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు గంగరాజు, లక్ష్మీ కుమారి, డీఆర్డీఏ పీడీ టీవీ విజయలక్ష్మీ, నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ ఓబులేసు, కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ మల్లేశ్వరి పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

### - నగర కమిషనర్ అలీం భాషా

**మంగళగిరి, మేజర్ న్యూస్:**



ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని నగరపాలక సంస్థ కమిషనర్ అలీం భాషా తెలిపారు. సోమవారం మంగళగిరి తాడేపల్లి – నగరపాలక సంస్థ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత ప్రభుత్వం మార్గదర్శకాల మేరకు ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ ఎమెండ్మెంట్-2021 నియమాల ననుసరించి మంగళగిరి -తాడేపల్లి నగర పాలక సంస్థ పరిధి లో 120 మైక్రాన్ ల కంటే తక్కువ మందం ఉన్న ప్లాస్టిక్ సంచులు, ప్లాస్టిక్ పేపర్లు, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ బాటిల్స్, విక్రయించుట, వినియోగించుట నిషేధం పక్కాగా అమలులో ఉంటుందన్నారు.నిబంధనలు అతిక్రమించిన వారికి భారీ మొత్తంలో జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ మార్కెట్కు వచ్చేటప్పుడు ఇంటి నుంచి వస్త్రంతో, పేపర్తో, లేదా జూట్తో చేసిన సంచులను మాత్రమే వెంట తెచ్చుకోవాలని, నిషేధిత ప్లాస్టిక్ సంచులు విక్రయించినా వినియోగించినా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇప్పటికే నగరం లో ప్లాస్టిక్ నిషేధం పైన చర్యలు చేపట్టడం జరిగినదని, ఈ చర్యల్లో భాగంగా నగర పాలక సంస్థ పరిధి లో సచివాలయ సిబ్బందిని ప్రత్యేక బృందాలుగా ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నగర పరిధిలోని షాపుల యజమానులు ప్లాస్టిక్ వ్యర్థాలను డ్రైనేజ్ లలో పడవేయరాదని, తమ తమ షాపుల్లో ఏర్పాటు చేసుకున్న డస్ట్ బిన్ లలో మాత్రమే పడవేయాలని సూచించారు. ప్లాస్టిక్ రహిత నగరానికి ప్రజలందరూ అధికారులకు సహకరించాలని కమిషనర్ అలీం భాషా కోరారు.

## క్లాప్ ఆటో డ్రైవర్ల వినూత్న నిరసన

**మంగళగిరి టౌన్, మేజర్ న్యూస్:**



క్లాప్ ఆటో డ్రైవర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేకపోతే ఆందోళనను ఉధృతం చేస్తామని సిఐటియు సీనియర్ నాయకులు జెవి రాఘవులు, వివి జవహర్ లాల్, బి వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ క్లాప్ ఆటో డ్రైవర్ల యూనియన్, సిఐటియు ఆధ్వర్యంలో కార్పొరేషన్ కార్యాలయం ఎదుట చేపట్టిన నిరవధిక సమ్మె శిబిరం సోమవారం నాటికి మూడో రోజు చేరింది. ఈ సందర్భంగా క్లాప్ ఆటో డ్రైవర్లు మోకాళ్లపై నిలబడి వినూత్న నిరసన తెలిపారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు మాట్లాడుతూ...క్లాప్ ఆటో డ్రైవర్లు రెండు నెలలుగా వేతనాలు చెల్లించకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని వారు విమర్శించారు. ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం అమలు చేయాలని, నెలకు వేతనం 24 వేల 500 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్నో సార్లు అధికారులకు విన్నవించుకున్నప్పటికీ పట్టించుకోకపోవడంతో సమ్మెకు పోవాల్సిన పరిస్థితి వచ్చిందని వారు అన్నారు. పరిష్కరించకపోతే ఆందోళనను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం స్పందించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి ఎం బాలాజీ, యూనియన్ అధ్యక్షులు డి శివ, కార్యదర్శి ఎం రవి, యూనియన్ నాయకులు ఆర్ కృష్ణ, వై శివ, పి శ్రీనివాసరావు, యోహాన్ తదితరులు పాల్గొన్నారు.

## శివాలయంలో భక్తులకు అన్నదానం



**మంగళగిరి టౌన్, మేజర్ న్యూస్:**

నగరంలోని శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి వారి దేవస్థానంలో శ్రీ కాశి అన్నపూర్ణేశ్వరి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ట్రస్ట్ చైర్మన్ పందేటి సాంబశివరావు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ పందేటి మాట్లాడుతూ భక్తుల సహకారంతో ప్రతి నెలలో అమావాస్య తర్వాత వచ్చే సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈనెల మూడువేల మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. అన్నదాన కార్యక్రమానికి సహకరిస్తున్న దాతలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పుప్పాల కోటేశ్వరరావు, ట్రస్ట్ ప్రతినిధులు కర్నాటి శివ సత్యనారాయణ, కటారి విష్ణుమూర్తి, జూటు ఏడుకొండలు, గండికోట రాజారావు, కోదాడ శ్రీనివాసరావు, పెరుమాళ్ళ సుబ్రహ్మణ్యం, పంచల శివ, పూర్ణ, రెడ్డి వీర రాఘవులు, పంచల శివన్నారాయణ, నంద్యాల గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డిపాలెం-ఇన్నర్ రింగ్ రోడ్ విస్తరణ పనులు వేగంగా పూర్తి చేయాలి

### కమిషనర్ పులి శ్రీనివాసులు

**నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్:**

రెడ్డిపాలెం-ఇన్నర్ రింగ్ రోడ్ విస్తరణ పనులు వేగంగా చేపట్టడానికి చర్యలు తీసుకోవాలని, పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్ అధికారులు సమన్వయంతో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. సోమవారం కమిషనర్ సంజీవయ్య నగర్ రైల్వే గేటు నుండి రెడ్డిపాలెం, ఇన్నర్ రింగ్ వరకు చేపట్టిన రోడ్డు విస్తరణ పనులను పరిశీలించి, అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మాస్టర్ ప్లాన్, రోడ్ డెవలప్మెంట్ ప్లాన్ (ఆర్డీపి) మేరకు రోడ్ విస్తరణ పనులు పక్కా ప్రణాళిక మేరకు పనులు జరిగేలా పట్టణ ప్రణాళిక అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. శంకర్ విలాస్ ఆర్ఓబి నిర్మాణ పనులు ప్రారంభమైతే నగరంలో ట్రాఫిక్ సమస్య పెరుగుతుందని, అందుకు తగిన విధంగా ఆయా మార్గాలను అభివృద్ధి చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ప్లాన్ మేరకు తొలుత మార్కింగ్ చేసి, ప్రభావిత భవన యజమానులకు నోటీసులు అందించి, అకనాలడ్జిమెంట్ తీసుకోవాలన్నారు. పట్టణ ప్రణాళిక అధికారులు భవనాల తొలగింపు చేపట్టిన అనంతరం వెంటనే డ్రైన్, రోడ్ నిర్మాణ పనులు ప్రారంభించడానికి ఇంజినీరింగ్ అధికారులు టెండర్ ప్రక్రియ పూర్తి చేసి సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. అనంతరం సంజీవయ్య నగర్ రైల్వే గేటు దగ్గర జరుగుతున్న పైప్ లైన్ ఇంటర్ కనెక్షన్ పనులను పరిశీలించి, పనులను త్వరగా పూర్తి చేయడానికి ఇంజినీరింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలని, పనులను నాణ్యతగా చేసేలా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.

పర్యటనలో సిటి ప్లానర్ రాంబాబు, ఎస్ఈ నాగమల్లేశ్వరరావు, డిసిపి సూరజ్ కుమార్, ఈఈ కోటేశ్వరరావు, డిఈఈ రమేష్ బాబు, ఎస్ఎస్ ఆయూబ్ ఖాన్, ఏసిపి ఏఈ రవి కిరణ్, శానిటరీ ఇన్స్పెక్టర్ అంగడి రాజేష్, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ

**మంగళగిరి, టౌన్ మేజర్ న్యూస్:**

నగరంలోని పోలేరమ్మ గుడి వద్ద నగర పాలక సంస్థ ప్రాథమిక పాఠశాలలో టీడీపీ నాయకులు అవ్వారు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర పద్మశాలియ కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య హాజరై విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. సుమారు వందమంది విద్యార్థులకు ఒక్కొక్కరికి నాలుగు నోట్ పుస్తకాల చొప్పున పంపిణీ చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో నందం అబద్దయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అందిస్తుందని, ప్రభుత్వ అందిస్తున్న సంక్షేమ పథకాలతో పాటు దాతలు అందించే సహాయ సహకారాలను కూడా విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చిన్నతనం నుంచి క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు జంజనం సత్యనారాయణ, కారంపూడి రామకృష్ణ, నందం సత్యనారాయణ, పంచల నరేష్, తిరువీధుల ప్రసాద్, సాయి, ఫణి, జింకా మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# డయల్ యువర్ కమిషనర్ లో వచ్చే ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం

## నగర కమిషనర్ పులి శ్రీనివాసులు

**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :**

గుంటూరు నగరంలో స్థానిక సమస్యల పరిష్కారం కోసం నగరపాలక సంస్థలో చేపట్టే డయల్ యువర్ కమిషనర్, పిజిఆర్ఎస్ లో ప్రజలు ఇస్తున్న ఆర్జీలు రీ ఓపెన్ కాకుండా అధికారులు సమగ్రంగా పరిశీలించి, శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. సోమవారం నగరపాలక సంస్థ కమిషనర్ చాంబర్ లో డయల్ యువర్ కమిషనర్, కౌన్సిల్ హాల్లో పిజిఆర్ఎస్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ తొలుత డయల్ యువర్ కమిషనర్ ద్వారా ప్రజల నుండి అందిన 24 ఫిర్యాదులు తీసుకొని, అధికారులతో మాట్లాడుతూ ప్రజల నుండి అందే అర్జీల్లో తక్షణం పరిష్కారం చేయగలిగినవి, కొంత సమయం తర్వాత చేయగలిగినవి వేరువేరుగా లిస్టు తయారు చేయాలన్నారు. డయల్ యువర్ కమిషనర్ కి అందిన ఆర్జీల పరిష్కారానికి విభాగాధిపతులే క్షేత్ర స్థాయి పరిశీలనకు వెళ్లాలన్నారు. ఆర్జీల పరిష్కార పురోగతిపై కమిషనర్ చాంబర్ కు ఎప్పటికప్పుడు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. అనంతరం కౌన్సిల్ సమావేశ మందిరంలో పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా ప్రజల నుండి అర్జీలు తీసుకొని అధికారులతో మాట్లాడుతూ పిజిఆర్ఎస్ లో ప్రజలు ఇస్తున్న ఆర్జీలను సమగ్రంగా పరిష్కారం చేయాలని, ఆయా ఆర్జీలను ర్యాండమ్ గా క్షేత్ర స్థాయి పరిశీలన చేస్తామన్నారు. అర్జీలు బియండ్ ఎస్ఎల్ఏ లోకి వెళ్లడానికి వీలులేదన్నారు. క్షేత్ర స్థాయి అధికారులు ఆర్జీలను నేరుగా వెళ్లి పరిశీలించి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. పారిశుధ్యం, త్రాగునీటి సరఫరా, రోడ్ల ఆక్రమణ వంటి సమస్యల పరిష్కారం కోసం ప్రజలు జిఎంసి



కార్యాలయానికి వస్తున్నారని, అవి స్థానికంగానే పరిష్కారం చేయాలన్నారు. ప్రజల నుండి అందే అర్జీలు, ఫిర్యాదుల నమోదుకి ప్రతి విభాగంలో ప్రత్యేకంగా రిజిస్టర్ ఏర్పాటు చేయాలన్నారు. పరిష్కారం అనంతరం ఫిర్యాదికి సమాచారం తెలియచేయాలన్నారు. సోమవారం నిర్వహించిన పిజిఆర్ఎస్ కు 40 ఫిర్యాదులు అందాయని వాటిలో పట్టణ ప్రణాళిక విభాగం 11, ఇంజినీరింగ్ విభాగం 15, రెవెన్యూ విభాగం 2, ప్రజారోగ్య విభాగం 4, అకౌంట్స్ విభాగంకి సంబందించి 8 ఫిర్యాదులు అందాయని, వాటిని నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ సిహెచ్.ఓబులేసు, డిప్యూటీ కమిషనర్లు డి.శ్రీనివాసరావు, సిహెచ్.శ్రీనివాస్, సిఎంఓహెచ్ డాక్టర్ అమృతం, సిటి ప్లానర్ రాంబాబు, ఈఈ సుందర్రామిరెడ్డి పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ 2025 నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



**గుంటూరు మేజర్ న్యూస్ :**

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ముద్రించిన క్యాలెండర్ను స్థానిక ఆర్జెడి ఆఫీస్ లో డిగ్రీ కళాశాల ఆర్జెడి కళావతి చేతుల మీదగా విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా కళావతి మాట్లాడుతూ విద్యార్థుల కోసం పనిచేస్తున్న సంఘం ఎస్ఎఫ్ఐ మరింత ఎక్కువ సమస్యలపై పనిచేయాలని చదువుతో పాటు విద్యార్థులు సహాయం చేసే అలవాటును నేర్చుకోవాలని తకోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి 2025 నూతన సంవత్సరం క్యాలెండర్ కామ్రేడ్ సీతారాం ఏచూరి ఎస్ఎఫ్ఐ మాజీ జాతీయ అధ్యక్షులు గురించి ప్రచురించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాల్లో ఎస్ఎఫ్ఐ నగర అధ్యక్షులు యశ్వంత్ నగర్ కమిటీ సభ్యురాలు సౌమ్య సుభాని సుధీర్ కార్తీక్ వంశీ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నేడు అదనపు గదులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

**పెదకాకాని,మేజర్ న్యూస్ :**

మండల పరిధిలోని వెనిగండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో అదనపు తరగతి బదులకు మంగళవారం పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ చేతుల మీదుగా శంకుస్థాపన చేయనున్నట్లు సోమవారం మండల టిడిపి పార్టీ కార్యాలయం తెలిపింది. ఈ కార్యక్రమానికి జిల్లా పరిషత్ చైర్మన్ కత్తెర హేని క్రిస్టినా హాజరవుతారని పార్టీ కార్యాలయం తెలిపింది.



# ప్రజారోగ్యం కాపాడే కార్మికులు వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

## నగర కమిషనర్ పులి శ్రీనివాసులు

**గుంటూరు నగర పాలక సంస్థ,మేజర్ న్యూస్ :**

ప్రజారోగ్యం కాపాడే కార్మికులు తమ ఆరోగ్య పరిరక్షణకు కూడా శ్రద్ధ చూపాలని, విధుల్లో తగిన రక్షణ పరికరాలు ధరించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు సూచించారు. సోమవారం కేంద్ర ప్రభుత్వ, రాష్ట్ర ప్రభుత్వ స్వచ్ఛాంధ్ర ప్రదేశ్ నేషనల్ యాక్షన్ ఫర్ మెకనైజ్డ్ శానిటేషన్ ఎకో సిస్టం (నమస్తే)లో భాగంగా గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని అండర్ గ్రౌండ్ డ్రైనేజి (యూజిడి) కార్మికులకు పర్సనల్ ప్రొటెక్షన్ ఎక్విప్మెంట్ (పిపిఈ) కిట్లను కమిషనర్ అందించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ యూజిడి, సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ కార్మికులు నిత్యం ప్రమాదకర ప్రాంతాల్లో పారిశుధ్య పనులు నిర్వహిస్తూ ప్రజారోగ్యానికి రక్షణగా నిలుస్తున్నారన్నారు. కార్మికులు ఆరోగ్య భద్రతకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నాయన్నారు. నమస్తే పథకం ద్వారా కార్మికులకు పిపిఈ కిట్లు అందిస్తున్నారన్నారు. గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో యూజిడి కార్మికులు 121 మంది ఉండగా, వారిలో



తొలుత 50 మందికి పిపిఈ కిట్లు అందించామని, ప్రస్తుతం మరో 70 మందికి సోమవారం అందిస్తున్నామని తెలిపారు. కిట్ లో ఫుల్ బాడీ సూట్, గమ్ బూట్లు, చేతి గ్లౌజులు, నిట్రైల్ మాస్క్, ఎన్-95 మాస్క్, సేఫ్టీ కళ్ళద్దాలు, హెల్మెట్ లు ఉంటాయని, కార్మికులు విధుల్లో తప్పనిసరిగా రక్షణ పరికరాలు ధరించాలని సూచించారు.కార్యక్రమంలో అదనపు కమిషనర్ సిహెచ్.ఓబులేసు, డిప్యూటీ కమిషనర్ డి.శ్రీనివాసరావు, సిఎంఓహెచ్ డాక్టర్ అమృతం, ఈఈ సుందర్రామిరెడ్డి, నమస్తే స్కీం రాష్ట్ర కోఆర్డినేటర్ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఇస్త్రీ కార్మికునిపై కత్తితో దాడి

**మంగళగిరి టౌన్, మేజర్ న్యూస్:**

మంగళగిరి- తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి ఆత్మకూరులో ఓ వ్యక్తిపై కత్తితో దాడి చేసిన ఘటన చోటు చేసుకుంది. మంగళగిరి రూరల్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. ఆత్మకూరుకు చెందిన వెంకటేశ్వర్లు (57) ఇస్త్రీ పనిచేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈ నేపథ్యంలో గుర్తు తెలియని దుండగులు సోమవారం ఉదయం ఇస్త్రీ కార్మికుడు వెంకటేశ్వర్లు పై దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో వెంకటేశ్వర్లకు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు



క్షతగాత్రుడిని ఆసుపత్రికి తరలించి రూరల్ పోలీసులకు సమాచారం అందించారు. స్పందించిన మంగళగిరి రూరల్ పోలీసులు దాడి జరిగిన ప్రాంతానికి చేరుకుని ఆధారాల సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### నేటి నుండి ఉండవల్లిలో

# టెన్నిస్ బాల్ క్రికెట్ లీగ్

## - పోటీల బ్రోచర్ ఆవిష్కరణ

**తాడేపల్లి, మేజర్ న్యూస్:**

ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్య,ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ల స్ఫూర్తితో సంక్రాంతి పండుగ సందర్భంగా క్రీడోత్సవాలకు జనసేన ,టీడీపీ యువ నాయకులు శ్రీకారం చుట్టారు. తాడేపల్లి సూపర్ లీగ్ పేరుతో ఉండవల్లి దేవుడి మాన్యం గ్రౌండ్ వేదిక గా ఈ క్రీడా సంబరం జరగబోతుంది.ఈ సందర్భంగా నులకపేట ప్రెస్-క్లబ్ లో లీగ్ కు సంబంధించిన బ్రోచర్ ను జనసేన పార్టీ సీనియర్ నాయకులు జొన్న రాజేష్,టీడీపీ నాయకులు గాదె వినయ్ పలువురు నేతలు ఆవిష్కరించారు.అనంతరం జొన్న రాజేష్ విలేకరులతో మాట్లాడుతూ... మంగళగిరి నియోజకవర్గంలో అఖండ మెజార్టీ తో విజయం సాధించి,నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకు వెళ్తున్న మన అందరి మంత్రి నారా లోకేష్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నా నన్నారు. ఇప్పటికే నియోజకవర్గ స్థాయి లో పలు క్రీడా టోర్నమెంట్ లు నిర్వహించి,యువత కు స్ఫూర్తి గా నిలిచిన నారా లోకేష్ ను ఆదర్శంగా తీసుకొని నిర్వహిస్తున్న తాడేపల్లి సూపర్ లీగ్ ను జయప్రదం చేయాలని కోరారు. టీడీపీ నాయకులు గాదె వినయ్ మాట్లాడుతూ...



అన్ని రంగాల్లో యువత ముందుండాలని, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పనే ధ్యేయం గా మంత్రి లోకేష్ పని చేస్తున్నారని అన్నారు.అలాగే యువత క్రీడల్లో రాణించాలని, ఇప్పటికే మంగళగిరి నియోజకవర్గంలో పలు చోట్ల క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేశారని గుర్తు చేశారు.అంతే కాక క్రీడాకారులకు లోకేష్ అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించి ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు.వారి స్ఫూర్తి తో నిర్వహిస్తున్న లీగ్ ను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ నెల 7 వ తేదీ నుండి 12 వ తేదీ వరకు టెన్నిస్ బాల్ పోటీలు జరుగుతాయని, మొదట నమోదు చేసుకున్న 30 టీం లకు మాత్రమే పోటీల్లో పాల్గొనే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రవేశ రుసుం రూ.300 వందలుగా నిర్ణయించామని, ఆర్గనైజింగ్ కమిటీ వారి నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. విజేతలైన వారికి మొదటి బహుమతి రూ.30 వేలు,ద్వితీయ బహుమతి రూ.15 వేలు,అలాగే మ్యాన్ ఆఫ్ ది సిరీస్ రూ.7 వేలు టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి కొల్లి శేషు ఆధ్వర్యంలో అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ చైర్మన్ జొన్న శ్రీనివాసరావు, జనసేన మండల కార్యదర్శి చాముండేశ్వరి దేవి,మాధవి,మేక నాని క్రికెట్ లీగ్ ఆర్గనైజర్స్ కె.దినేష్ చక్రవర్తి, గాజుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ ఉద్యోగుల కృషి ఫలితంగా పెరిగిన ఏఎన్యూ కీర్తి

## లైవ్ సర్టిఫికెట్ సమర్పణకు ఇబ్బందులు లేకుండ చూస్తాం

## పెన్షనర్ల విభాగాన్ని బలోపేతం చేస్తాం

## పెన్షనర్ల సమావేశంలో విసి ఆచార్య గంగాధరరావు వెల్లడి

**ఏ ఎన్ యు / పెదకాకాని ' మేజర్ న్యూస్:**

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయానికి ప్రత్యేక గుర్తింపు ఉంది అంటే దానికి ఎంతోమంది పూర్వ ఉద్యోగులు, అధ్యాపకులు చేసిన కృషి చాలా ఉందని ఏఎన్యూ విసి ఆచార్య కే. గంగాధర రావు స్పష్టం చేశారు. విశ్వవిద్యాలయంలో పెన్షనర్లుగా ఉన్న అధ్యాపకులు, ఉద్యోగులు సోమవారం ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు ఆచార్య జడ్. విష్ణువర్ధన్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆచార్య గంగాధర రావు మాట్లాడుతూ నేడు దినదినాభివృద్ధి చెందుతున్న విశ్వవిద్యాలయంగా నాగార్జున యూనివర్సిటీ నిలుస్తుందని పేర్కొన్నారు. మరో రెండు ఏళ్లలో 50 వసంతాలు పూర్తిచేసుకోనున్న వర్సిటీకి మీ యొక్క సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉండాలని కోరారు. వర్సిటీకి సంబంధించి ఉద్యోగ విరమణ చేసిన అధ్యాపకులు, ఉద్యోగులు వారి లైవ్ సర్టిఫికెట్ ను వర్సిటీకి అందించే క్రమంలో ఇకపై యూనివర్సిటీకి రాకుండానే సమర్పించే వెసులుబాటు కల్పిస్తామన్నారు. ఇప్పటికే దానిపై ఒక ప్రణాళికను రూపొందించినట్లు వివరించారు. వర్సిటీ క్యాంపస్ లో ఉన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యూనియన్ బ్యాంక్, పోస్ట్ ఆఫీస్ వంటి వాటిలో నేరుగా సమర్పించే విధానాన్ని అమలు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు వివరించారు. తద్వారా చాలామంది ఇబ్బందులు పడుతూ ఇక్కడ వరకు రావలసిన అవసరం ఉండబోదని సూచించారు. ఉద్యోగులకు, అధ్యాపకులకు రావాల్సిన బకాయిలను త్వరలోనే చెల్లిస్తామన్నారు. వర్సిటీకి ప్రభుత్వం అందించే బ్లాకు గ్రాంట్



నిధులు తోపాటు అంతర్గత నిధుల సమీకరణ ద్వారా ఉద్యోగుల వేతనాలు, పెన్షన్లు చెల్లిస్తున్నట్లు వివరించారు. పెన్షనర్లు వారి కి సంబంధించిన వివరాలను పొందుపరిచే విభాగాన్ని బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. పెన్షనర్లకు ఏదైనా సమస్యలు, సందేహాలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావచ్చునని వెంటనే వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గౌరవ అతిథిగా పాల్గొన్న రిజిస్ట్రార్ ఆచార్య జి. సింహాచలం మాట్లాడుతూ పెన్షనర్ల సమస్యల పరిష్కారంలో గతం కంటే మెరుగ్గా పాలన అందిస్తున్నామని పేర్కొన్నారు. అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు వాసా మాణిక్యాలరావు మాట్లాడుతూ వృద్ధాప్యంలోకి వెళ్లిన మాకు ముందుగా పెన్షన్ అందించే ఏర్పాట్లు వర్సిటీ అధికారులు చేయాలని కోరారు. ఈ సమావేశంలో విశ్రాంత ఆచార్యులు ఆచార్య రామ్మూర్తి నాయుడు, అసోసియేషన్ కోశాధికారి ఓ. నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు ఎం. శాంతి శ్రీ, జాయింట్ సెక్రటరీలు బి. పుల్లారావు, ఆచార్య కేఎస్. తిలక్, కార్యవర్గ సభ్యులు, పూర్వ రిజిస్ట్రార్లు,ప్రిన్సిపాల్స్ ,అధ్యాపకులు, ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో 75 80,85 వయసు నిండిన ఉద్యోగులకు వర్సిటీ అధికారులు అసోసియేషన్ తరపున సన్మానం చేశారు.

# ముత్తూట్‌లో మోసం

## రూ.2 కోట్ల బంగారం మాయం..!?

## కేసు నమోదు చేయకుండా పోలీసుల మౌనం..!?

## న్యాయం కోసం బాధితుల పోరాటం

**సత్తెనపల్లి,మేజర్ న్యూస్:**

పట్టణంలోని ముత్తూట్ ఫైనాన్స్ లో బంగారం పెట్టి రుణం తీసుకుంటే తక్కువ వడ్డీతోపాటు తమ బంగారానికి భద్రత ఉంటుందని ఆశించిన కస్టమర్లకు తాము తాకట్టు పెట్టిన బంగారం మాయమైందని తెలిసింది. ఫైనాన్స్ కంపెనీ సిబ్బందిలో ఒకరు బంగారంతో పరారీ అయ్యారని తెలుసుకొని గగ్గోలు పెడుతున్నారు. తమ బంగారం ఇప్పించాలని రోజుల తరబడి ఫైనాన్స్ ఆఫీస్ చుట్టూ బాదితులు ప్రదక్షిణ చేస్తున్నారు. ఫైనాన్స్ అధికారుల నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతో పోలీసులను ఆశ్రయించారు.రోజులు గడుస్తున్న ఫైనాన్స్ కంపెనీపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం, కనీసం కేసు నమోదు కాకపోవడంపై వినియోగదారులు ఆగ్రహం వ్యక్తం






చేస్తున్నారు. సోమవారం ఫైనాన్స్ కార్యాలయం ముందు నిరసన చేపట్టి ఆఫీస్ తెరవకుండా అడ్డుపడ్డారు. తమకు న్యాయం జరిగే వరకు ఆఫీస్ తెరిచేది లేదని భీష్మంచారు.దీంతో బ్యాంక్ కార్యకలాపాలు నిలిచిపోయాయి.

### బాధితులు నర్రా నరసయ్య (72 గ్రాములు) బంగారం,

షేక్ కటిజా (45 గ్రాములు) మాట్లాడుతూ...కుటుంబ అవసరాల కోసం బంగారం తాకట్టు పెట్టామని తీరా చూస్తే మా బంగారం వేరు వేరు పేర్లుతో పెట్టి అధిక రుణం తీసుకున్నట్టు తెలిసిందంటూ బోరుమన్నారు.ఇలా సుమారు 70 మంది కస్టమర్లు రూ .2 కోట్ల మేర మోసపోయారని చెప్పారు. పోలీసులు కేసు నమోదు చేయడం లేదని,తమకు న్యాయం జరిగేలా చూడాలని వేడుకున్నారు.కేసు నమోదు చేయటం లేదన్న ఆరోపణలు రావడంతో పట్టణ సిఐ బ్రహ్మయ్య వివరణ ఇచ్చారు.జరిగిన ఘటనకు సంబంధించిన అడిట్ ను ఫైనాన్స్ కంపెనీ ఉద్యోగులను అడిగామని, దానిని బట్టి ఎంత బంగారం పోయింది..? ఎంతమంది బాధితులు ఉన్నారు..? అనేది నిర్ధారించుకొని కేసు నమోదు చేస్తామని తెలిపారు.

# నిర్మల్ హృదయ్‌లో దుప్పట్లు పంపిణీ చేసిన స్ఫూర్తి ఫౌండేషన్

## శాసనమండలి సభ్యులు, స్ఫూర్తి ఫౌండేషన్ వ్యవస్థాపకులు లేళ్ళ అప్పిరెడ్డి పిలుపు



**గుంటూరు మేజర్ న్యూస్ :**

"ప్రార్థించే పెదవుల కన్నా – సాయం చేసే చేతులు మిన్న" అన్నది ఆర్యోక్తి. అయితే దశాబ్దాల క్రితమే మహోన్నత సేవా దృక్పథంతో మధర్ థెరిస్సా స్థాపించిన నిర్మల్ హృదయ్‌లో ఓవైపు ప్రార్థించే పెదవులతో పాటు, మరోవైపు సాయం చేసే చేతులు కూడా సిద్ధంగా ఉంటాయని శాసనమండలి సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, స్ఫూర్తి ఫౌండేషన్ వ్యవస్థాపకులు లేళ్ళ అప్పిరెడ్డి వ్యాఖ్యానించారు. అటువంటి నిర్మల్ హృదయ్‌లో ఆశ్రయం పొందుతున్న అభాగ్యులకు స్ఫూర్తి ఫౌండేషన్ రూపంలో సాయం చేసే అవకాశం లభించడం అదృష్టంగా భావిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు.స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం బ్రాడీపేటలోని నిర్మల్ హృదయ్‌లో ఆపన్నులకు అభయ హస్తం అందింది. ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొని స్వయంగా అక్కడి వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ, గురజాడ అప్పారావు చెప్పినట్లు ప్రతి ఒక్కరూ సొంత లాభం కొంత మానుకుని పొరుగువారి సంక్షేమానికి సాయపడాలని పిలుపునిచ్చారు. అప్పుడే సమాజంలో పేదరికం సమసి పోయి అన్నార్తులు, అనాథలు ఉండని నవయుగం ఆరంభమౌతుందని అభిప్రాయ పడ్డారు. ఆ దిశగా సామాజిక సేవా కార్యక్రమాలను విరివిగా చేపట్టడంలో అంతా భాగస్వామ్యం కావాలని సూచించారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని తాము స్ఫూర్తి ఫౌండేషన్ స్థాపించిన నాటి నుంచి ఇటు విద్యా వ్యాప్తితో పాటు అటు సామాజిక సేవా కార్యక్రమాల్లో తమ వంతుగా చురుకైన పాత్ర పోషిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ప్రస్తుత నూతన సంవత్సర ప్రారంభం నుంచి స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవసరమైన అన్ని విద్యార్థుల వసతి గృహాలు, అనాథ, వృద్ధుల ఆశ్రమాలలో దుప్పట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిత్యకృత్యం చేసినట్లు వెల్లడించారు. కేవలం దుప్పట్లు మాత్రమే కాక విద్యార్థులకు ఎంతో ఉపయుక్తమైన ఇంగ్లీష్ డిక్షనరీలను సైతం ఉచితంగా అందజేసినట్లు ఆయన చెప్పారు. ఇది ఆరంభం మాత్రమేనని.. నిరంతరాయంగా ఈ సాయాన్ని కొనసాగిస్తామని.. మౌలిక వసతుల కల్పనలో మరింత ముందుంటామని.. ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి బందా రవీంద్రనాథ్, కార్పొరేటర్లు ఈచంపాటి వెంకటకృష్ణ (ఆచారి), అచ్చాల వెంకటరెడ్డి, పడాల సుబ్బారెడ్డి, పాపతోటి అంబేద్కర్, దూపాటి వంశీ, బోడపాటి కిశోర్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ బత్తుల దేవానంద్, గీతా మందిరం చైర్మన్ వెలుగూరి రత్నప్రసాద్, నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పరిశపోగు శ్రీనివాసరావు, పార్టీ నేతలు మేడా సాంబశివరావు, గోళ్ళ శివశంకర్ యాదవ్, కొత్తపేట సతీష్, వెంకటరమణ, షేక్ రబ్బానీ, రెడ్డి కోటేశ్వరరావు, భాగ్యారావు, ప్రసన్న, యాదాల చిన్న, బెంజమిన్, సుబ్బరాజు, రేజేటి నవీన్, నీలి, మనోజ్, రత్నకుమారి, రమణి, విజయమ్మ, సత్యవతి, ఆలా కిరణ్, కాటూరి విజయ్, దాసు, బందా అంజి, నాని, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా మద్యంలో అమ్మితే సహించేది లేదు ఎక్సేంజ్ సీఐ

**వినుకొండ మేజర్ న్యూస్**



నూజెండ్ల రోడ్ లోని ఎస్ ఆర్ డాబా లో ఎలాంటి అనుమతులు లేకుండా మద్యం సప్లై చేస్తూన్న రావుల సాయి కృష్ణ అని వ్యక్తి నీ అరెస్ట్ చేసి అతని వద్ద నుండి సప్లై చేయగా మిగిలిన మధ్యమును స్వాధీనం చేసుకున్న ఎక్సైజ్ పోలీసులు.. వినుకొండలో రోడ్డు ప్రక్కన ఉండే డాబాలకు ఎలాంటి మద్యం సప్లై చేసే అనుమతులు లేవు అనీ అక్కడ మద్యం తాగిన తాగించిన నేరముగానే పరిగణించబడును చట్టరీత్యా శిక్ష అర్హులు అనీ మీడియాకి తెలిపిన వినుకొండ ఎక్సైజ్ సీఐ..

# ప్రధాన రోడ్డు కల నెరవేరునున్నదా!



**దుగ్గిరాల ,మేజర్ న్యూస్**

దుగ్గిరాల గ్రామంలోని ప్రధాన రోడ్డు కి మోక్షం ఈ ఎడా ది లో రానున్నట్లుగా తెలుస్తుంది .గత దశాబ్ద కాలంగా అదిగో రోడ్డు ఇదిగో రోడ్డు పూర్తి అవుతుందని, 400 కోట్లు 200 కోట్లు చివరకు రెండు కోట్లతో రహదారిరూపు రేఖలు మారుతున్నాయంటూ ఓదరుగొట్టిన నాయకుల మాటలకు నే డైనా సులభతరం అవుతుందేమో న 0టూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తెనాలి నుండి రేవేంద్రపాడు వరకు ప్రధాన మార్గం రాజధానికి అనుసంధానం కావడంతో గత టిడిపి ప్రభుత్వంలో బీజాలు వేయడం తో ఆశపడ్డారు. అమరావతి పట్టణానికి ఇదే పలు గ్రామాలకు ప్రధాన రహదారి కావడంతో దీనిపై తెలుగుదేశం ప్రభుత్వం దృష్టి పెట్టి నాలుగు అడుగులు ముందుకు వెళ్ళింది. తదుపరి వైసిపి ప్రభుత్వం ఆ ప్రతిపాదనను ప్రక్కకు నెట్టడంతో రహదారి చి.న్నా భిన్నమైంది .దీంతో ప్రజలు ప్రయాణికులు వాహనదారులు పలు ఇబ్బందులు పడ.డ మేగాక, ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోయిన సందర్భాలు ఉన్నాయి .గతంలో గత శాసనసభ్యులు నిధులు మంజూరైనాయని టెండర్లు పిలవడమే తరువాయని నాలుగు లైన్ల నుండి ఆరు లైన్లుగా మారుతుంద 0 టూ, రేవే 0 ద్ర పాడు సెంటర్లో రోడ్డుకి ఇరువైపులా కట్టడాలను కూల్చివేసిన సందర్భాలు ఉన్నాయి. భవనాలు భవంతులను గుడిసెల నిర్మాణాలు కూల్చి నెలలు గడవడం ,రోడ్లకి నిధులు మంజూరు కాక మాటలు ఆటకెక్కడ 0. జరిగింది. . శాసనసభ్యులు రెండు పడవల మీద కాలు పెట్టడం ఎన్నికలు రావడం.రావడంతో పాటు పార్టీకి గుడ్ బై చెప్పటం తిరిగి మంగళగిరి నియోజకవర్గం నుండి పోటీ చేస్తానని ముందుకు రావడం, మరో అడుగు. వె నుకకు వెళ్లి డ్రాప్ అయిన సంఘటనలు అయిన పాఠకులకు విధేయతమే. కాగా నేడు రహదారి పరిస్థితి అస్తవ్యస్తంగా తయారై రోడ్డుపై గుంతలు కుంటలు ఏర్పడి ప్రయాణానికి పలు చిక్కులు పెడుతున్న సందర్భాలు రహదారిన ప్రయాణించే బాటసారి కెరుక . ఆ తదుపరి కూటమి ప్రభుత్వం గత ఏడాది అధికారంలోకి రావడం తోనే పలు మార్పులకు నాంది ప లికింది . సంక్రాంతికి గుంత లులేని రోడ్లపై వెళ్లే విధంగా రహదారులను తీర్చిదిద్దడం జరుగుతుందంటూ నాయకుల నోట వెంట వచ్చింది .దీనిలో భాగంగానే మంగళగిరి శాసనసభ్యులు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చొరవతో రాష్ట్రవ్యాప్తంగా నున్న గ్రామాల్లోని అస్తవ్యస్తంగానున్న రోడ్లు చిన్నభిన్నమైన. రహదారుల పరిస్థితి మెరుగుకు శ్రీకారం చుట్టారు. ముందుగా. దుగ్గిరాల గ్రామంలోని రహదారిని సుమారు 9 లక్షల రూపాయలు నిధులతో సుందరంగా తీర్చిదిద్ది రోడ్డు ప్రక్కన టూ వీలర్స్ తో పాటు ప్రయాణికులు వృద్ధులు బాలింతలు ఎక్కేందుకు దిగేందుకు ఎర్రమట్టిని వేయడం వదిలివేసినప్పటికీ ప్రయాణికుల బాధలు ఒక విధంగా తీరడంతో మంత్రి నారా లోకేష్ కు జేజేలు కొడుతున్నారు. అదేవిధంగా రేవేంద్రపాడు గ్రామం వద్ద కాలం చెల్లిన వంతెన.కు మెరుగులు దిద్ది . పలు గ్రామాల ప్రజ ల. కష్టాలు తీర్చారు .మరోవైపు మంత్రి నాదెండ్ల మనోహర్ మరో అడుగు ముందుకు వెళ్లి తెనాలి నుండి రేవేంద్రపాడు వరకు రహదారిని నాలుగు లైన్లుగా తీర్చిదిద్దేందుకు సుమారు 650 కోట్లతో ప్రణాళికలు సిద్ధం చేశామని ,అదే విధంగా రెండు వంతెనల స్థానంలో మరో కొత్త వంతెనల నిర్మాణాని. కి కోట్ల.రూపాయలతో బృహత్తర ప్రణాళికను రెడీ చేశామని తేల్చడంతో రహదారి వెంబడి నున్న పలు గ్రామాల ప్రజలు వాహనదారులు సంతోషపడ్డారు. డిసెంబర్ నెలలోనే టెండర్ల ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలియడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేయడంతో పాటు కూటమి ప్రభుత్వంలో ప్రజల రహదారి కల నెరవేరుతుందని ఆనందంలో మునిగిపోతున్నారు.





రోడ్డు ను నాలుగు లైన్లుగా తీర్చిదిద్దే సమయములో హై లెవెల్ విద్యుత్ స్తంభాలను ప్రస్తుత రోడ్ల వెంబటనే వేస్తున్నారని దీనివల్ల నాలుగు లైన్ల రోడ్ల రహదారికి అడ్డు వస్తుంద.నే అపవాదను కూటమి ప్రభుత్వం మూట కట్టుకుంటుంద.0 టున్నారు .స్తంభాలను ప్రస్తుతం వేస్తున్నారని నాలుగు లైన్ల రహదారి వేసేటప్పుడు విద్యుత్ స్తంభాలను తొలగించవలసి వస్తే ప్రభుత్వ ధనం. వృధా అవుతుంద.నే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా దశాబ్ద కాలము నుండి నెరవేరని మండల గ్రామాల ప్రజల కల నేడు అతి త్వరలో నెరవేరునున్నట్లు తెలియడంతో ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి ప్రజల వైపు నుండి హర్షాం వ్యక్తం అవుతుంది.

## నగరపాలక సంస్థ కమిషనర్ పై వైసీపీ డిప్యూటీ మేయర్ వ్యాఖ్యలు బాధాకరం

### దళిత బహుజన ప్రజా సంఘాల నాయకులు



**గుంటూరు మేజర్ న్యూస్ :**

గుంటూరు నగర పాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు పై కౌన్సిల్ సమావేశంలో వైసీపీకి చెందిన డిప్యూటీ మేయర్ డైమండ్ బాబు వ్యాఖ్యలు బాధాకరమని దళిత బహుజన ప్రజా సంఘాల నాయకులు పేర్కొన్నారు. సోమవారం అరండల్ పేట లోని అమరావతి బుక్ హౌస్ లో దళిత, బహుజన, ప్రజా సంఘాల నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ – జాషువా – పూలే – పెరియార్ లిటరేచర్ ఫౌండేషన్ అధ్యక్షుడు బి.విల్సన్ మాట్లాడుతూ శనివారం నగరపాలక సంస్థ మేయర్ అధ్యక్షతన జరిగిన కౌన్సిల్ సమావేశంలో నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ డైమండ్ బాబు కమిషనర్ పులి శ్రీనివాసులును ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేసి కించపరచడాన్ని సమంజసం కాదన్నారు. భీమ్ సేనా సేవా దళ్ అధ్యక్షులు నల్లపు నీలాంబరం, చార్వాక యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు చిన్నం డేవిడ్ విలియమ్స్ మాట్లాడుతూ డిప్యూటీ మేయర్ తన వ్యాఖ్యలను ఉపసంహరించుకొని కమిషనర్ కు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మాల మహానాడు రాష్ట్ర కమిటీ సభ్యులు దారా అంజయ్య, జగన్నాధం మురళీ, దేవరపల్లి శ్రీనివాసరావు, ఎస్.రాజారావు తదితరులు పాల్గొన్నారు.

## పసుపులేటి శ్రీధర్ లాంటి ఉపాధ్యాయులను ఆదర్శంగా తీసుకోవాలి

### గుంటూరు జిల్లా విద్యాధికారి సి.వి. రేణుక

**గుంటూరు మేజర్ న్యూస్**

గుంటూరు జిల్లా వట్టిచెరుకూరు మండలం లేమల్లెపాడు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పసుపులేటి శ్రీధర్ 2024 సంవత్సరంలో ఒక్క సెలవు కూడా తీసుకోకుండా ఉద్యోగవిధిని నిర్వర్తించినందుకు, అంతేకాకుండా 28 సంవత్సరాల సర్వీస్ మొత్తం మీద అర్ధజీతపు సెలవులు కానీ, ఆర్జిత సెలవు కానీ ఉపయోగించుకోకుండా అంకితభావంతో పని చేసినందుకు, జిల్లా విద్యాకార్యాలయానికి కార్యాలయానికి పిలిచి శ్రీధర్ ని దుశ్శాలువా, పుష్పగుచ్ఛంతో అభినందించారు. సెలవులు ఉన్నాయనే నెపంతో ఎటువంటి కారణం లేకుండా సెలవు తీసుకొనే ఉపాధ్యాయులు పాఠశాల పరిస్థితిని అర్థం చేసుకొని మరీ సెలవుసి తీసుకోవాలని డిఇ ఓ సి వి రేణుక అన్నారు. వట్టిచెరుకూరు మండల ప్రథమ విద్యాధికారి గరిమెళ్ళ సత్యనారాయణమూర్తి లేమల్లెపాడు పాఠశాలలో దాతల సహకారంతో జరుగుతున్న విద్యాభివృద్ధి కార్యక్రమాలను



వివరించారు. ఈ సందర్భంగా శ్రీధర్ పాఠశాల పేరుతో దాతలు అందచేసిన నోట్ పుస్తకాలను, పాఠశాల విద్యార్థులు రాసిన యాత్రాగ్రంథం "మా కళ్ళతో కొండవీడు" పుస్తకాన్ని డియివో గారికి అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుడు మోదుగుల రవికృష్ణ, కార్యాలయ అకౌంటెంట్ చందు శ్రీనివాసులు పాల్గొన్నారు.

## అక్రమంగా మట్టి తరలిస్తున్న ట్రాక్టర్ సీజ్

**మంగళగిరి, మేజర్ న్యూస్:**

మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి నవులూరులో అక్రమంగా మట్టి తరలిస్తున్న ఓ ట్రాక్టర్‌ను మంగళగిరి రూరల్ పోలీసులు సోమ వారం సీజ్ చేశారు. మంగళగిరి రూరల్ ఎస్సై చిరుమామిళ్ల వెంకట్ తెలిపిన వివరాలు మేరకు.. సి ఆర్ డి ఏ పరిధిలోని నవులూరులో గత కొంతకాలంగా అక్రమ మట్టి తవ్వకాలు, తరలింపు జరుగుతున్నాయి. ఇటీవల ఐదు టాక్టర్లు ఓ జెసిబిని సీజ్ చేశామని తెలిపారు. ఈ నేపథ్యంలో అక్రమంగా మట్టిని తరలిస్తున్న ట్రాక్టర్‌ను సీజ్ చేయగా డ్రైవర్ పరారీలో ఉన్నట్లు తెలిపారు. కాగా మట్టి త్రవ్వకాలకు వినియోగించిన జెసిబి ఎవరిదనేది విచారణలో తెలియాల్సి ఉందన్నారు.



# రాష్ట్రాన్ని క్రీడాంధ్రప్రదేశ్‌గా మార్చడమే లక్ష్యం








**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

- **ఆంధ్రప్రదేశ్ శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు**
- **ఘనంగా ప్రారంభమైన విజ్ఞాన్ స్రవంతి క్రీడా, సాంస్కృతిక ఉత్సవాలు**

రాష్ట్రాన్ని క్రీడాంధ్రప్రదేశ్‌గా మార్చడమే లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ క్రీడాప్రాధికార సంస్థ(శాప్) చైర్మన్ అనిమిని రవి నాయుడు అన్నారు. స్థానిక గుంటూరు నగరం పెదపలకలూరు రోడ్డులోని విజ్ఞాన్ డిగ్రీ, పీజీ కళాశాలలో రెండు రోజుల పాటు నిర్వహించే 'విజ్ఞాన్ స్రవంతి క్రీడా, సాంస్కృతిక ఉత్సవాలు%-%2025' ఘనంగా ప్రారంభించారు. తొలిరోజు సోమవారం కబడ్డీ, క్రికెట్ వంటి క్రీడాంశాలతో పాటు నృత్యం, సంగీతం, సాహిత్యం, చిత్రలేఖనం వంటి అంశాల్లో పోటీలు నిర్వహించారు. తొలిరోజు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ క్రీడాప్రాధికార సంస్థ(శాప్) చైర్మన్ అనిమిని రవి నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త స్పోర్ట్స్ పాలసీని తీసుకొచ్చిందని తెలియజేసారు. స్పోర్ట్స్ పాలసీలో భాగంగా ఒలింపిక్స్ క్రీడల్లో బంగారు పతకం సాధించిన వారికి రూ.7 కోట్లు నగదు ప్రోత్సాహకంతో పాటు గ్రూప్%-%1 ఉద్యోగాన్ని తమ ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. ఆసియా క్రీడలు, ఖేలో ఇండియా.. తదితర క్రీడల్లో సత్తాచాటిన వారికి అందుకు అనుగుణంగా పారితోషికాలు అందిస్తుందని వెల్లడించారు. క్రీడాకారులకు చేయూతనందిచాలనే ఉద్దేశంతో ట్రస్ట్ బోర్డు ఏర్పాటు, స్పోర్ట్స్ మెటీరియల్ అందుబాటులోకి తేవడం, ఇన్సెంటివ్స్ అందించడం, ట్రాన్స్‌పోర్ట్ సౌకర్యం కల్పించడంతో పాటు తగిన శిక్షణ అందించాలనే అంశాలను స్పోర్ట్స్ పాలసీలో చేర్చినట్లు వివరించారు. అలాగే ఉద్యోగాల్లో స్పోర్ట్స్ కోటా రిజర్వేషన్ శాతాన్ని తమ ప్రభుత్వం పెంచిందని.. క్రీడల్లో సత్తాచాటిన వారికి డైరెక్ట్ యూనిఫామ్ జాబ్స్ అందించేలా చర్యలు తీసుకుందని తెలిపారు. అమరావతి ప్రాంతంలో ఒకే చోట అన్ని క్రీడలను ఆడే విధంగా జాతీయ స్థాయి ప్రామాణాలతో కూడిన అమరావతి స్పోర్ట్స్ క్యాపిటల్‌ను తీసుకురావాలనే కృత నిశ్చయంతో రాష్ట్ర ప్రభుత్వం ఉందని వెల్లడించారు. ప్రతి స్కూల్‌కి కూడా గ్రౌండ్ ఉండాలని జీవో జారీ చేయడం జరిగిందని తెలిపారు. క్రీడలంటే కేవలం ఆటలే కాదు.. క్రీడలు ఆత్మగౌరవానికి సంబంధించినవని, దేశం ప్రతిష్టను పెంచేవని చెప్పారు. కార్యక్రమానికి మరో ముఖ్య అతిథిగా హాజరైన విజ్ఞాన్స్ విద్యాసంస్థల వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతోపాటుగా క్రీడలు, ఇతర రంగాల్లో ప్రాధాన్యత ఇచ్చి వారి విద్యాభివృద్ధికి, ఉజ్వల భవిష్యత్‌కు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. విద్యార్థులందరూ కొత్త టెక్నాలజీలను నేర్చుకోవడానికి ఎల్లప్పుడు సిద్ధంగా ఉండాలన్నారు. ఎల్లప్పుడూ భవిష్యత్తు ప్రయత్నాలకు సంబంధించి మిమ్మల్ని మీరు సిద్ధంగా ఉంచుకోండి. నేర్చుకునే క్రమంలో ఉండటానికి ప్రయత్నించండి. ఎప్పటికప్పుడు మీరు మిమ్మల్ని అప్‌డేట్ చేసుకుంటూ ఉండండని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో విజ్ఞాన్ డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వీ.అనురాధ, నిరుల ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పీ.రాధిక, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులో వచ్చిన ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి : కలెక్టర్ నాగలక్ష్మి



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన పిటీషన్లతో పాటు రెవెన్యూ సదస్సులలో అందిన పిటీషన్లు కూడా నిర్ణీత గడువు లోపు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి అధికారులను ఆదేశించారు. సోమవారం కలక్టరేట్ లోని ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి , సంయుక్త కలెక్టర్ ఏ. భార్గవ్ తేజ, డిఆర్ఓ ఖాజావలి, డిప్యూటీ కలెక్టర్లు లక్ష్మీ కుమారి , గంగరాజు ప్రజల నుండి 183 ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన పిటీషన్లతో పాటు రెవెన్యూ సదస్సులు, రీ సర్వే సదస్సుల్లో అందిన పిటీషన్లను గడువులోపు పరిష్కరించాలన్నారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి నాణ్యతగా పరిష్కరించాలన్నారు. పిటిషన్ దారుల దరఖాస్తులను గుణాత్మకంగా పరిశీలించి వారి సంతృప్తి స్థాయిని పెంచే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. బియాండ్ ఎస్ ఎల్ ఏ లో వున్న పిటీషన్లు ముందుగా పరిష్కరించాలన్నారు. శాఖల వారీగా పెండింగ్ దరఖాస్తులను జిల్లా సంయుక్త కలెక్టర్ ఏ. భార్గవ్ తేజ సమీక్షించి సూచనలు చేసారు. ఫిర్యాదుల పరిష్కారాన్ని నిర్ణీత గడువు లోపు ఎట్టి పరిస్తితుల్లోను పరిష్కరించాల్సి వుందన్నారు. కోర్టు కేసులకు సంబంధించి సమీక్షిస్తూ గౌరవ కోర్టులకు ఎప్పటికప్పుడు కౌంటర్లు దాఖలు పరచాలన్నారు. ఎలాంటి పరిస్థితుల్లో కూడా కేసు కంటెమ్ట్ వరకు వెళ్ళకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో సిపిఓ శేషశ్రీ, పంచాయితీ రాజ్ ఎస్. ఇ బ్రహ్మయ్య, డియం అండ్ హెచ్ఓ డా. విజయలక్ష్మీ, డిఎస్ఓ కోమలి పద్మ, డిపిఓ బి.వి.నాగ సాయి కుమార్, డిసిఓ వీరాచారి, డీడీ సోషల్ వెల్ఫేర్ మధుసూధన రావు, జిల్లా వ్యవసాయ అధికారి నున్నా వెంకటేశ్వర్లు, ఎల్ డి యం మహిపాల్ రెడ్డి , ఆరోగ్య శ్రీ జిల్లా కో ఆర్డినేటర్ విజయ్ ప్రకాశ్ ,జీజీహెచ్ సూపరింటెండెంట్ డా. రమణ తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.


18 వసంతాల 'నేటి దినపత్రిక సూర్య' మహాయజ్ఞలో
'నేటి దినపత్రిక సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో
అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను
అధిగమించింది. ఈ ప్రస్థానంలో
సూర్యాక్షరంతో మమేకమైన 'నేటి దినపత్రిక సూర్య'
కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు.
మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు పేరుపేరునా
కృతజ్ఞతాభివందనాలు.

ఇ... పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.
సెల్ : 9705554777



నేటి దినపత్రిక సూర్య కుటుంబ సభ్యులు

సూర్య
www.suryaa.com

సంక్రాంతి శుభాకాంక్షలు..
"నేటి దినపత్రి సూర్య" ను ఆదరిస్తున్న గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని విశేష పాఠకులు, అధికారులు, రాజకీయ నాయకులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం... ఏదైనా వార్తలు, ప్రకటనలు, యాడ్స్, క్లాసిఫైడ్స్, లీగల్ నోటీసులు ఇలాంటి ప్రకటనలను మా ఈ క్రింది పాత్రికేయులకు తెలియజేయగలరు. సరసమైన ధరలకు యాడ్స్ పబ్లిష్ చేయబడును. మా పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయ బృందం.

| | |
|---|---|
| పి. బాలు (చిన కొండయ్య)<br>బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.<br>సెల్ : 9705554777 | జి.శ్రీనివాసరావు<br>గుంటూరు జిల్లా ఇన్‌చార్జి<br>సెల్ : 9959426987 |
| ఆర్.ధావుర్య నాయక్ (సూర్య ఆర్.డి.)<br>స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా.<br>సెల్ : 8897455466 | జి.హిరన్మాయి(కన్నల్)<br>నరసరావుపేట ఆర్‌సి ఇన్‌చార్జి<br>జిల్లా క్రైమ్ రిపోర్టర్ |

| | | | |
|---|---|---|---|
| శేషగిరి రాజు<br>మాచర్ల ఆర్సీ ఇన్‌చార్జి<br>సెల్ : 8341408201 | వై.ఏసుబాబు<br>గురజాల ఆర్సీ ఇన్‌చార్జి<br>సెల్ : 9701250872 | బి.పూర్ణచంద్రరావు<br>సత్తెనపల్లి ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్ : 9866246951 | చెవుల రంగారావు<br>మెడికల్ రిపోర్టర్, గుంటూరు<br>సెల్ : 9490544635 |
| యం.కృష్ణ<br>మంగళగిరి ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్ : 9393309149 | వి.రవికుమార్<br>తెనాలి ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్ : 99083 38200 | డి. చైతన్య<br>వినుకొండ ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్ : 9381968453 | వి.లూథర్<br>నరసరావుపేట రిపోర్టర్<br>సెల్ : 7799382078 |
| జి.ఏలియా<br>ముప్పాళ్ళ రిపోర్టర్<br>సెల్ : 9392231959 | బి.సాంబశివరావు<br>రాజుపాలెం రిపోర్టర్<br>సెల్ : 9949382676 | రమేష్<br>దుగ్గిరాల రిపోర్టర్<br>సెల్ : 9866782780 | ఎస్.వెంకటేశ్వర్లు<br>పెదకాకాని రిపోర్టర్<br>సెల్ : 9948175840 |
| కె.నాగరాజు<br>రిపోర్టర్, గుంటూరు<br>సెల్ : 7799881000 | డి.రమేష్<br>ఈపూరు రిపోర్టర్<br>సెల్ : 9110734898 | పి.లక్ష్మీనారాయణ<br>నూజెండ్ల రిపోర్టర్<br>సెల్ : 9666474953 | ఎస్.కె. రవూఫ్<br>శావల్యాపురం రిపోర్టర్<br>సెల్ : 7989434737 |
| వి.వెంకట్‌రెడ్డి<br>బొల్లాపల్లి రిపోర్టర్<br>సెల్ : 8019199991 | బి.గురవయ్య<br>వినుకొండ క్రైం రిపోర్టర్<br>సెల్ : 9908340426 | వి.లక్ష్మీనారాయణ<br>రెంటచింతల రిపోర్టర్<br>సెల్ : 8500079075 | పి.వెంకటేశ్వర్లు<br>దుర్గి రిపోర్టర్<br>సెల్ : 8185815858 |
| టి.శ్రీకాంత్<br>వెల్దుర్తి రిపోర్టర్<br>సెల్ : 9912818723 | పి.మణికంఠ<br>మాచర్లటౌన్ రిపోర్టర్<br>సెల్ : 7013169885 | ఎస్.డి.మహబూబ్<br>మాచర్ల క్రైం రిపోర్టర్<br>సెల్ : 9989124898 | ఎం.కోటేశ్వరరావు<br>మాచవరం రిపోర్టర్<br>సెల్ : 6303775169 |
| డి.మల్లికార్జునరావు<br>యడ్లపాడు రిపోర్టర్<br>సెల్ : 8309237441 | రమేష్<br>క్రోసూరు రిపోర్టర్<br>సెల్ : 9493148828 | రాజ్‌కుమార్<br>పిడుగురాళ్ళటౌన్ రిపోర్టర్<br>సెల్ : 9160218268 | షేక్ నాగూర్<br>నకరికల్లు రిపోర్టర్<br>సెల్ : 98489 26300 |
| పి.ఆనంద్<br>వినుకొండ రూరల్ రిపోర్టర్<br>సెల్ : 8125125239 | నాగరాజు<br>మంగళగిరి టౌన్ రిపోర్టర్<br>సెల్ : 9032258913 | రమేష్<br>నరసరావుపేట రూరల్ రిపోర్టర్<br>సెల్ : 7075942600 | అక్కిరెడ్డి<br>నరసరావుపేట మెడికల్ రిపోర్టర్<br>సెల్ : 9849134987 |